ప్రతి విద్యార్థి గణేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

డైరెక్టర్ సుధారాణి

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో గుడిలోవ ఎక్స్యుజె కళాశాల డైరెక్టర్ ఉపాధ్యాయ సిబ్బంది గణేష్‌కు అభినందన సభ నిర్వహించారు. ఎంసీఏలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి గణతంత్ర పెరేడ్ లో పాల్గొని తిరిగి విశాఖ వస్తున్న సందర్భంగా విద్యార్థికి అభినందనలు తెలపడం జరిగిందని కళాశాల డైరెక్టర్ పి.సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్‌ను అందరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందు సాగాలని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

16న గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక సమావేశం

అరసం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉప్పల అప్పలరాజు

విశాలాంధ్ర - విశాఖ : ఈ నెల 16 వ తేదీ ఉదయం పది గంటలకు విశాఖ పౌర గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక సమావేశం జరుగుతుందని అరసం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుస్తక పఠనంతో మంచి పౌరులు తయా రయ్యేలా గ్రంథాలయాలు ముఖ్య పాత్ర పోషిం చేవని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఉనికిని కోల్పోయి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వందేళ్ళ క్రితం నడిచిన గ్రంథాలయోద్యమం వల్ల ఎన్నో ప్రభుత్వ గ్రంథాలయాలు ఏర్పడి ప్రజలకు ఎంతో విజ్ఞాన సంపదను అందించాయని తెలిపారు. దేవాలయాలవంటి గ్రంథాలయాలను పాలకులు అశ్రద్ధ చేయడం అన్యాయమని భావించి గ్రంథాలయాలకు పూర్వవైభవం సాధించేందుకు విశాఖ జిల్లాలోని అన్ని రచయితల సంఘాల ప్రతినిధులు, కవులు, మేథావులు, పాఠకులతో ఒక కమిటీని ఏర్పాటుచేసి రాష్ట్రమంతా ఐక్యంగా గ్రంథా లయాల పునర్వికాసం కోసం ఉద్య మిం చాలనే సంకల్పంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ సభలో గ్రంథాలయ పునర్వికాస వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ శర్మ, ఆంధ్ర విశ్వ కళా పరిషత్ తెలుగు విభాగం అధిపతి జర్రా అప్పారావు పౌర గ్రంథాలయం కార్యదర్శి డాక్టర్ డి.వి. సూర్యారావు, విశాఖ రచయితల సంఘం అధ్యక్షుడు అడపా క్రిష్ణ, సహృదయ సాహితి అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్, ప్రజా నాట్య మండలి అప్పారావు, ప్రజా గాయకుడు దేవి శ్రీ, నగరంలోని అన్ని రచయితల సంఘాల ప్రతినిధులు హాజరవుతున్న ఈ సభలో జిల్లాలోని రచయితలు, కవులు, కళాకారులు, పఠనాసక్తి కలిగిన ప్రజ లందరూ వచ్చి మంచి మద్దతివ్వాలని కోరారు.

ఆంధ్రా యూనివర్సిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చెయ్యాలి

- ఏయూ విసి కార్యాలయం వద్ద విద్యార్థుల ఆందోళన
- ఆంధ్ర యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు మద్దతు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రిజిస్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాలు మద్దతు పలికాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు నాగరాజు, ఏయు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి డి.వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రియాంబర్స్మె మెంట్ విడుదల చేయకపోయినా విద్యార్థులు మెస్ బిల్లులు చెల్లించాలని హాస్టల్ చీఫ్ వార్డెన్ విద్యార్థులను భోజనానికి అనుమతించకుండా నిలివివేశారని, బర్డ్ ఫ్లూ పేరుతో వారంలో పెట్టవలసిన చికెన్ కరిని పెట్టలేదని, హాస్టల్స్‌లో ఒక్కో రూంకి ఒక లైట్ మరియు ఫ్యాన్‌కి నెలకు 350 రూ చొప్పున విద్యుత్ చార్జీలు వేస్తున్నారని, మెస్ ఫీజులు తగ్గించాలని, హాస్టల్ డెవలప్ మెంట్ పేరుతో విద్యార్థుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేశారని వాటిని విద్యార్థులకు తిరిగి చెల్లించాలని, మౌలిక వసతులు మెరుగుపరచాలని తదితర డిమాండ్స్ పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. 3,500 నుంచి 4000 వరకు వస్తున్న మెస్ బిల్లులను 2500 వరకు తగ్గించాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్లు వచ్చేవరకు మెస్ బిల్లులు చెల్లించబోమని కోరారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు తాము ఆందోళనలను విరమించబోమని భీష్మించారు.

దిగివచ్చిన అధికారులు : విద్యార్థుల ఆందోళన తెలుసుకున్న ఏయు అధికారులు విద్యార్థుల చేస్తున్న ధర్నా వద్దకు చేరుకున్నారు. వీసీ ఆచార్య శశిభూషణరావు, రిజిస్టర్ ఆచార్య ధనుంజయరావు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏఐఎస్ఎఫ్ ఆంధ్ర యూనివర్సిటీ కార్యదర్శి జె.అభిషేక్, ఇతర విద్యార్థులతో మెస్ కమిటీ ఏర్పాటు చేశారు. రేపు మరొక్కసారి విద్యార్థి కమిటీ నాయకులతో మాట్లాడుతామని సర్ది చెప్పారు. దీంతో విద్యార్థులు తమ ఆందోళనను విరమంపు చేశారు.

లైన్ ఇనస్పెక్టర్ సస్పెండ్

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ గోపాలపట్నం ఏపిఈపీడిసిఎల్ లైన్ ఇన స్పెక్టర్ సస్పెండ్ అయ్యారు. తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ లో లైన్ ఇనస్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న పలు ఆరోపణలు ఉన్నాయని వాటిని ఈఈ పోలాకి శ్రీనివాసరావు తనదైన శైలిలో విచారణ చేపట్టి అవి నిరూపణ కావటంతో సదరు ఉద్యోగినీ సస్పేండు చేశామని ఈఈ తెలిపారు.

వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజ య్యపేట పంచాయితీ వార్డు మెంబర్ విళ్ళ వెంకట నారాయణ పాత్రుడుని పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ బుధవారం ఉదయం పరామర్శించారు. బ్రెయిన్ స్ట్రోక్ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నారాయణ పాత్రుడి గురించి తెలుసుకున్న అదీప్ రాజ్, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆయన స్వగృహంకు వెళ్ళి పరామర్శించారు. త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అదీప్ రాజ్ వెంట ఉప్పిలి కనక రాజు, సర్పంచ్ ఉగ్గిన గోవింద్, గొరపల్లి శ్రీను, వైస్ ఎంపీపీ చిరికి దేవుడు,మెంటి మహేష్, రాంబాబు, నక్క మహేష్, బాదిరెడ్డి కృష్ణ తదితరులు ఉన్నారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి లక్ష విరాళం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్యాన్న శాశ్వత పథకానికి ద్వారకా నగర్, విశాఖపట్నం కు చెందిన కేతవరపు గురుమూర్తి గారు 100000/- చెక్కు రూపంలో పిఆర్ఓ ఆఫీసు నందు సీనియర్ సహాయకులు వి.సూర్యనారాయణ గారికి అందజేశారు. ఆలయ అధికారులు దాతలకు దర్శనం కల్పించి స్వామి వారి ప్రసాదం అందజేశారు.

అడివివరం రహదారి బాధితులకు న్యాయమైన పరిహారం అందించాలి

వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్‌కి 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం వినతి

విశాలాంధ్ర - విశాఖ : ఆడివివరంలో ప్రతిపాదిత 8 కిలోమీటర్ల రహదారికి నిర్మాణానికి ముందు ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలని 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన వీఎం ఆర్డీఏ చైర్ పర్సన్ ఎంపీ ప్రణవ్ గోపాల్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ రహదారి వల్ల నష్టం జరుగుతున్న 98 వ వార్డు పరిధిలోని అడివివరం ప్రాంత భూముల యజమానులకు న్యాయమైన నష్ట పరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు టీడీఆర్ లు, పునరావాసం కోసం టీడీపీలు మంజూరు చేయాలని కోరారు. అడివివరం రైతులు, ప్లాట్ యజమానులు, ప్రాజెక్ట్ ప్రభావితులను సంప్రదించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ అంశాలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతీ బుధవారం సెంట్రల్ జీఎస్టీ గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : దీర్ఘకాలిక సమస్యలను సత్వర పరిష్కరించడం కోసం ప్రతీ బుధవారం 'ఓపెన్ డే' పేరుతో గ్రీవెన్స్ డే ను నిర్వహించనున్నట్లు కస్టమ్స్ అండ్ సెంట్రల్ టాక్స్ విశాఖ జోన్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ట్రేడ్ ఫెసిలిటేషన్ చర్యల్లో భాగంగా వాణిజ్య, పరిశ్రమలకు చెందిన ఏ సభ్యుడైనా ముందస్తు సమాచారం లేకుండా పనిదినమైన ప్రతి బుధవారం సెంట్రల్ జీఎస్టి, కస్టమ్స్ శాఖలోని ఏ సీనియర్ అధికారినైనా కలిసి తమ ఫిర్యాదును తెలియ జేయవచ్చని పేర్కొన్నారు. ఇటువంటి పరస్పర చర్యలను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చూడటం కొరకు, సందర్శక సభ్యులు తమ ఫిర్యాదు యొక్క సంక్షిప్త రాతపూర్వక సారాంశాన్ని తీసుకురావాలన్నారు. ఈ విషయం ఏ అధికారి వద్ద లేదా ఎక్కడ నిలిపివేయబడిందో ప్రత్యేకంగా సూచించాలని కోరారు. ఇది ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడానికి సహాయపడుతుందన్నారు. వాణిజ్య, పారిశ్రామిక సంఘాల సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏవైనా సమస్యలుంటే సెంట్రల్ జీఎస్టి, కస్టమ్స్ శాఖ దృష్టికి తీసుకురావాలని కోరుతున్నారు.

విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నాంది ఫౌండేషన్ నాన్ హి కలి ప్రోజెక్టు సారధ్యంలో బుధవారం విశాఖ నగరంలో మహారాణిపేట, దండు బజార్ ఎంవిడి హైస్కూల్లో పిల్లలకు పలు రకాల వస్తువులతో కూడిన క్రీడా కిట్లును అందజేశారు. నాన్ హి కలి ప్రాజెక్ట్ విద్యార్థులకు చేయూత లో భాగంగా 101 మంది విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. బుద్ధ జనార్ధన రావు, ఎస్ఏ సునీత, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర - తగరపువలస : 11కేవి తాళ్లవలస రూరల్ ఫీడర్ మెంటెనెన్స్ వర్క్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 15.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. తాళ్లవలస, రాయణపేట, ఎరుసుపేట, పెద్దురు, ఓనుముపేట, వాలందపేట తాళ్లవలస మరియు లెజెండ్ క్రెస్ట్, లంబిని లేఔట్, హాసిని లేఔట్ మరియు హార్మోని లేఔట్ గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగును.

వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సింహాద్రి దర్శనం టిక్కెట్లు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దర్శనార్థం విచ్చేయు భక్తులు శ్రీ స్వామి వారి దర్శనం టిక్కెట్లు మరియు ఆర్జిత సేవ టిక్కెట్లు ఆన్ లైన్ ద్వారానే కాకుండా ఇక పై ప్రభుత్వం వారు నిర్వహించిన వాట్స ప్ గవర్నెన్స్ సేవలు ద్వారా ఈ యొక్క వాట్స ప్ నెం. 9552300009తో టిక్కెట్లు బుకింగ్ చేసుకొనవచ్చును. సదరు బుకింగ్ చేసుకున్న టిక్కెట్ యొక్క ప్రింట్ కాపీ (జెరాక్స్) ను తీసుకొని రావలసినది గా భక్తులకు తెలియ జేయడ మైనదనీ కార్యనిర్వహణాధికారి వి. త్రినాధరావు తెలిపారు. సదరు అవకాశమును భక్తులు సద్వినియోగం చేసుకొనవలసినదిగా తెలియజేయడ మైనదన్నారు .

శ్రీ విద్యా గణపతి స్వామి ఆలయం 9వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు కృష్ణరాయపురంలో కొలువైన శ్రీ విద్యా గణపతి స్వామి ఆలయ 9వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా (చినముషిడివాడ మండలం) భారతీయ జనతా పార్టీ 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్ పాల్గొని విద్యా గణపతి స్వామి వారికి విశేష అభిషేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అంగటి సూరిబాబు, ఉమా మహేశ్వరరావు, బిజెపి వీర మహిళలు కెవిఆర్.లక్ష్మి, కండిబోయిన మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఆగని అనధికార నిర్మాణం

టౌన్ ప్లానింగ్ అండతో బరితెగించిన బిల్డర్

విశాలాంధ్ర - పీయంపాలెం : మధురవాడ జోన్ 2లో విచ్చలవిడిగా అనధికార నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలు స్తున్నాయి. ఓ బిల్డర్ అత్యుత్సాహం అధికం కావడంతో అపార్ట్మెంట్ పై అనాధికార అంతస్తు నిర్మాణం చేపట్టారు. అందరికీ భారీగా ముడుపులు ఇచ్చిన ఆ బిల్డర్ బరితెగించి తనకేమి ఎదురులేదు అన్నట్టు వ్యవహరిస్తూ మళ్లీ యదేచ్చగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. ఫిర్యాదు రావడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు తూతూ మంత్రంగా చిన్న రంధ్రాలు కొట్టి చేతులు దులిపేసుకున్నారు. మీడియా ముసుగులో ఓ దళారి భారీగా అందర్నీ మేనేజ్ చేస్తానంటూ లక్షల రూపాయలు ఆ బిల్డర్ వద్ద గుంజినట్లు సమాచారం. చంద్రంపాలెంలో ఓ భారీ అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరగడంతో పాటు ఆపై అనధికార పై అంతస్తు నిర్మాణం కూడా జరగడం, బిపి నెంబర్ 1086/6652/22 ప్లాన్ పొందిన ఈ భవనం 2022లో ప్లాన్ తీసుకున్నప్పటికీ ఇంకా నత్తనడకన అనధికార నిర్మాణాలతో సాగుతుంది. ఇటీవల ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా చిన్న రంధ్రాలు పెట్టి చేతులు దులిపేసుకున్న ప్లానింగ్ సెక్రటరీ టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా ముడుపులు అందడంతోనే అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేద, సామాన్య ప్రజలు చిన్నచిన్న ఇల్లు నిర్మించుకుంటే ప్రతాపం చూపించే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, ధనవంతులు భారీ బలవంతులు నిర్మించుకుంటున్న వాటి జోలికి వెళ్లకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత భారీ నిర్మాణం సాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నియంత్రించలేకపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మహిళల భద్రతను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసింది

వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మహిళల భద్రతను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. బుధవారం పార్టీ నగర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి రోజు మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన నేత కిరణ్ రాయల్ వలన లక్ష్మి అనే మహిళకు అన్యాయం జరిగింది, లక్ష్మికి న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. మహిళకు అన్యాయం జరిగితే తాట తీస్తామన్న పవన్కళ్యాణ్ అన్యాయం జరిగిన లక్ష్మి అనే మహిళకు ఏమి చేశారని నిలదీశారు. బాధితులు మీద తిరిగి కేసులు పెడుతున్నారన్నారు. ఎమ్మెల్యే అదిమూలం మహిళను వేధిస్తే పక్క రాష్ట్రం వెళ్లి మీడియా సమావేశం ఏర్పాటు చేశారని, ఎంఎల్ఏ కొలికిపూడి శ్రీనివాస్ రావు వేధింపులు వలన మహిళా ఆత్మహత్య ప్రయత్నం చేసిందని తెలియజేసారు. మహిళలు తమ మానాలను పణంగా పెడితేనే సంక్షేమ పథకాలు అందుతున్నాయని విమర్శించారు. పోలీసులకు హైకోర్టు చివాట్లు పెట్టారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హోం మంత్రి జిల్లాలో మహిళకు రక్షణ లేదంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సీఎం చంద్రబాబు మహిళా రక్షణ కోసం కనీసం ఒక సమీక్ష అయినా నిర్వహించారా అని ప్రశ్నించారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని మీ సొంత సర్వేలో నే తేలిందని ధ్వజమెత్తారు.

సాయి సంహిత ట్రస్ట్‌కి ఐదేళ్లు

విశాలాంధ్ర - తగరపువలస : స్థానిక ఒకటవ వార్డు, జివియంసి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా యుడు, సాయి సంహిత ట్రస్ట్ అధ్యక్షుడు రెడ్డిపల్లి అప్పలరాజు తాను ప్రారంభించిన స్వచ్ఛంద సంస్థ "సాయి సంహిత" కి ఐదేళ్లు పూర్తి అయిన సందర్భంగా అదేవిధంగా తన పుట్టిన రోజు కావడంతో పాఠశాల విద్యార్థులకు 100 కొబ్బరి రొట్టెలు ,100 డైరీ మిల్క్ చాక్లెట్లు, పౌచులు,పెన్సిల్లు, స్కెచ్ పెన్స్, స్వీట్లు పంచారు. సాయి సంహిత ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. కరోనా సమయంలో రెండు లక్షల రూపాయలతో వృద్ధులకు, అనాధలకు, పేదలకు కరోనాతో బాధపడిన వారికి మాస్కులు, నిత్యవసర సరుకులు అందజేశారని తెలియజేశారు. తమ సంస్థ ద్వారా ఎవరికి ఏదైనా అవసరమైతే సహాయం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తను, తన భార్య జీతంలో కొంత సొమ్ము ఆదా చేసి అవసరమైన వారికి సహాయం చేస్తుంటామని తమ పిల్లల పేర్లతో ఈ సంస్థను నడివిస్తున్నానని ఎటువంటి లాభా పేక్ష లేకుండా ఇతరుల సేవలో జీవితాంతం ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి సంహిత ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు మద్ది రెడ్డి సంతోషి కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, ఈగల సంజీవి, చాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి సంధ్య రత్నప్రభ

విశాలాంధ్ర - అనందపురం : కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకి ఒక ఐడి జనరేట్ చేయటానికి ఆ ఐడి ద్వారా పథకాలన్నీ అమలు చేయటానికి నిర్ణయం తీసుకోవడం వలన మన స్టేట్ గవర్నమెంట్ దీనికి సంబంధించిన గైడ్లైన్స్ అన్ని రిలీజ్ చేయడం జరిగింది. దీనినే ఫార్మర్ ఇండస్ట్రీ అంటారు. కావున ప్రతి రైతు కూడా మీ ఆధార్ కార్డు, భూమి 1బి రికార్డు మరియు మీ ఆధార్కి లింక్ అయినా మొబైల్ నెంబర్ తో రేపటినుండి మీ రైతు సేవా కేంద్రంలో సంప్రదించి మీ ఫార్మర్ ఐడిని జనరేట్ చేసుకోవాల్సిందిగా రిక్వెస్ట్ చేయడం జరుగుతుంది. ఫిబ్రవరి 28 తర్వాత ఈ ఐడి ఉన్నవాళ్ళకు మాత్రమే పీఎం కిసాన్ అంటే కేంద్ర ప్రభుత్వం వేసే నగదు జమ అవడం జరుగుతుంది. ఐడి లేని వాళ్ళకి అవ్వదు కావున రేపటినుండి రైతులందరూ మీ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పైన తెలిపిన డాక్యుమెంట్స్ తో జిరాక్స్ కాపీ తీసుకొని వెళ్లి ఫార్మర్ ఐడి జనరేట్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది. మీకు వచ్చిన ఫార్మర్ ఐడిని మీరు జాగ్రత్త పరచుకోవాలిని రైతులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో సంధ్యా రత్నప్రభ తెలిపారు.

తారకరామ కళ్యాణ మండపం పునర్నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాలాంధ్ర - గాజువాక : దివంగత ఎం.వి.వి.ఎస్. మూర్తి సుమారు మూడు దశాబ్దాల క్రితం అందుబాటులోకి తీసుకువచ్చిన తారకరామ కళ్యాణ మండప పునర్నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. తెలుగు జాతి కీర్తి పతాక నందమూరి తారక రామారావు మీద అభిమానంతో ఎం.వి.వి.ఎస్. మూర్తి అప్పట్లో , ఈ కళ్యాణ మండపం నిర్మించారన్నారు. ఇదే విషయమై ఆయన బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతం తుంగ్లాంలో 1995వ సంవత్సరంలో అప్పటి విశాఖ ఎం.పీ ఎం.వి.వి.ఎస్. మూర్తి మూర్తి ఎంపీ నిధులతో తారకరామా కళ్యాణ మండపాన్ని స్థానిక ప్రజల అవసరాల కోసం నిర్మించారని తెలియజేశారు. అయితే కాలక్రమంలో మండపం మరమ్మతులకు గురి కావడంతో జీవీఎంసీ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది మార్చి 12వ తేదీన టెండర్లను కూడా పిలిచి.. జీవీఎంసీ గుర్తింపు పొందిన ఎస్.ఎస్.ఎంటర్ప్రైజెస్ కు నిర్మాణ పనులను అప్పగించిందన్నారు. ఈ క్రమంలోనే నేల సామర్థ్యాన్ని తెలియజేసే సాయిల్ టెస్ట్ పరీక్షలు కూడా విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ప్రారంభించి పునాదులు తవ్విన దశలో కళ్యాణ మండపం నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు. కళ్యాణ మండపం నిర్మించే ప్రాంతంలో చెరువు ఉందని కారణం చెబుతూ జీవీఎంసీ అధికారులే నిర్మాణాన్ని నిలిపి వేయించారన్నారు. ఈ ప్రాంతంలో జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ (సి.ఈ) గా బాధ్యతలు స్వీకరించిన వి.శివ ప్రసాద్ రాజు వచ్చిన తర్వాతే నిర్మాణ పనులను నిలిచిపోయాయని రామ్ ఆరోపించారు. ఈ క్రమంలోనే స్థానికులు ఆందోళన చెందుతున్నారని రామ్ పేర్కొన్నారు. దివంగత ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు కూడా గతంలో కళ్యాణమండపం నిర్మాణ పనులలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్నారని, ఈ సందర్భంగా రామ్ తెలిపారు. భవన నిర్మాణానికి అన్ని రకాల అనుమతులను ఇచ్చిన జీవీఎంసీ ఇప్పుడు పనులకు అడ్డు చెప్పడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు అన్నింటిలోకి గాజువాక నియోజకవర్గం లోనే ప్రజలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. గాజువాక ఎమ్మెల్యే మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గం గాజువాక లోనే ఉన్న తుంగ్లం గ్రామంలో అభివృద్ధి పనులకు.. అధికారులు అడ్డు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. పరిస్థితి ఇక్కడే ఇలా ఉంటే రాష్ట్రంలో మిగిలిన ప్రాంతంలో అభివృద్ధి పనులు ఏ విధంగా కొనసాగుతాయని రామ్ సందేహం వ్యక్తం చేశారు. తక్షణమే జీవీఎంసీ అధి కారులు కళ్యాణ మండపం పనులు ప్రారంభమయ్యే విధంగా అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ విషయాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతామన్నారు. మరోవైపు విశాఖ ప్రస్తుత ఎంపీగా వ్యవహరిస్తున్న భరత్.. తన తాత ఎంపీ వీఎస్ మూర్తి ఎన్టీఆర్ మీద అభిమానంతో నిర్మించిన కళ్యాణ మండపం తిరిగి ప్రజలకు అందుబాటులోకి రావడంలో కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాకి శ్రీదేవి, కొల్లి అప్పల రెడ్డి, అధ్యక్షులు గ్రామ అభివృద్ధి సంఘం, కోన తాతారావు, సలాది అచ్చిబాబు, నావన సింహాచలం, పెట్ల అర్జున్, బలంకి అప్పారావు, డాక్టర్ శ్రీనివాస్, మజ్జి రాజు, ఎం.ఎల్.పి.రాజు, అధిక సంఖ్యలో మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై-400087

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారిగా దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధన 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం. FEDVIZ0HL0494100 1. షేక్ షర్మిలా పాషా (రుణగ్రహీత, తనఖాదారు) భర్త సిలార్ సాహెబ్ షేక్, 2. ఎస్ఎస్‌జె పాషా (సహ-రుణగ్రహీత, తనఖాదారు) తండ్రి జానిబాషా షేక్, అందరి చిరునామా: ఫ్లాట్ నం.303, సాయి రాజేశ్వరి రెసిడెన్సీ, వుడా తారకరామా ఎన్క్లేవ్ లైన్, ఎన్ఏడి క్రాస్‌రోడ్స్, విశాఖపట్నం-530009. 3. స్వరాజ్ వికాస్‌రావు కొప్పుల (హామీదారు) తండ్రి శ్రీ రాజారావు కొప్పుల చిరునామా: డి.నం. 7-20-8, ప్లాట్ నం.37ఎ, ఫ్లాట్ నం.501, వేణు సీ పెరల్-530017.	ఎ-షెడ్యూలు ఆస్తి- కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా-రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, అయోధ్యనగర్, విజయవాడ గ్రామ పోర్షన్, ఆర్.ఎస్.నం.108/2, ప్లాట్ నం.19(భాగం), 333.33 చదరపు గజాల స్థలం. హద్దులు: తూర్పు: వి.నాగేశ్వరరావు ఆస్తి-40.0 అడు, పడమర: మున్సిపల్ రోడ్డు -40.0 అడు, ఉత్తరం: శక్తి టవర్స్ ఆస్తి-75.0 అడు, దక్షిణం: నెమలికంటి కేశవరావు ఆస్తి-75.0 అడు. ఈ సరిహద్దుల మధ్య 333.33 చదరపు గజాల స్థలం. దీని నుండి 28.0 చదరపు గజాలు లేదా 23.41 చదరపు మీటర్ల అవిభాజ్య ఉమ్మడి వాటా స్థలం మాత్రమే. బి-షెడ్యూలు ఆస్తి: పై ఎ-షెడ్యూల్ మొత్తం స్థలంలో "ఆనంద్ విహార్" పేరుతో నిర్మించిన గ్రూప్ హౌస్, రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2. డోర్ నం.20-8-8ఎ/2ఎఫ్2. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-3 యొక్క ఆస్తి, పడమర: మెట్లు మరియు ఎస్ఎఫ్-1, ఉత్తరం: ఉమ్మడి కారిడార్. దక్షిణం: ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దుల నడుమ అన్ని అనుభవ హక్కులతో 850.0 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 25 చదరపు అడుగుల ఉమ్మడి ఏరియా.	తేదీ: 25.01.2025 తేదీ: 17.01.2025 నాటికి లోన్ ఎకౌంట్ నం. FEDVIZ0HL0494100 లో రూ.26,44,999/- (ఇరవై ఆరు లక్షల నలభైనాలుగు వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ఎన్‌పీఏ తేదీ: 04-01-2025

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్ణీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

తేదీ : 13/02/2025, ప్రదేశము: విశాఖపట్నం సం/- (అధీకృత అధికారి) ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

విన్నకోట రాముకు ఘన సత్కారం

విశాలాంధ్ర - పెందుర్తి : అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల అధ్యక్షులు విన్నకోట రాము అన్నారు. 97వ వార్డు చిన ముసిడి వాడ వుడా కాలనీ లో రాము స్వగృహంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ సమాజానికి ఆయన చేసిన సేవా కార్య క్రమాలను కొనియాడారు. అనంతరం రాము మాట్లా డుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, పిసిసి అధ్యక్షురాలు షర్మిల, స్టేట్

అసంఘటిత కార్మికుల,ఉద్యోగుల కాంగ్రెస్ చైర్మన్ కైపు వెంకట కృష్ణారెడ్డి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. గతంలో షిప్ యార్డ్‌లో అలాగే ఏఐటీసీలు అనేక కార్యక్రమంలో చేసిన అనుభవం ఉందని ఈ అనుభవం ద్వారా కార్మికుల సమస్యలకు పరిష్కారం చూసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. త్వరలో అన్ని కార్మిక సంఘాలతో కలిసి చర్చించి వాళ్ళ పోరాటంలో కూడా పాల్గొని కార్మికుల సమస్య పరిష్కారం కు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధిష్టానం ఇచ్చిన పదవికి న్యాయం జరిగేలా చేస్తా నన్నారు. కార్మికుల ఉద్యోగాలు సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం. కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కరాము నాయుడు, ఆర్ ఆర్ నాయుడు, బి. భానుమూర్తి, కాళ్ల సత్య నారాయణ, కొండలరావు, బొంత రమణ, కాంగ్రెస్ నాయకురాలువిడిది మధు మరి చిన్న ముసిడి వాడ ఊడా కాలనీ అసోసియేషన్ నాయ కులు ఎం.వి.ఆర్ పాత్రుడు, ఎస్ సుబ్ర హ్మణ్యం, ప్రకాష్‌రావు, మల్లేశ్వరరావు, మీసాల సన్యాసిరావు, అభిమానులు పాల్గొన్నారు.

వెల్లంకిలో మాఘ పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలో వెల్లంకి గ్రామం లో శుభ లక్ష్మీ నగర్ లో శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్టు ఆధ్వర్యంలో పట్నాయకుని శుభ లక్ష్మీ పేరంటాలు మాఘ శుద్ధ పౌర్ణమి 40వ వార్షికోత్సవ%శీ% వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్టు వ్యవస్థాపకులు పి.జాని కేశ్వరావు,చైర్మన్ పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్,ట్రెజర్ పి.బాల గోవింద రావు,కుటుంబ సభ్యులు శ్రీ శుభ లక్ష్మీ పేరంటాలు మందిరం వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి బంధువులందరూ విచ్చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా 1000 మందికి అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు, వెల్లంకి గ్రామానికి చెందిన శ్రీ ముత్యలమ్మ మహిళ కోలాటం ప్రదర్శించారు. గత 40 సంవత్సరాలుగా పట్నాయకుని శ్రీ శుభ లక్ష్మీ పేరంటాల గుడి వద్ద ప్రతి సంవత్సరం ఉత్తరాంధ్ర జిల్లాలు నుంచి,బంధువులు శ్రీ శుభ లక్ష్మీ పేరంటాల మందిరం వద్ద మొక్కుబడులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు మనమలు మునిమనములు ఈ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిలు పి.ఉమ మహేశ్వరరావు,పి.శ్రీనివాసరావు బగ్గా%శీ% శ్రీనువాసరావు ట్రస్ట్ అడ్వైజర్స్ ఎం.శంకర్రావు, పి.జగన్నాథరావు ఎం.సోమశేఖర్ పి.శుభ వరుణ్ కుమార్ ఎం.వి.జే.మోహన్ రావు జి.రవి హర శంకర్ వి.నరసింగరావు వి.చంద్రమౌళి,గొట్టి పల్లి సత్య సాయి ఆదర్శ గ్రామ కన్వీనర్ దబ్బీరు విజయ కుమార్,ఎంపిటిసి పడాల అప్పల నాయుడు,ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు కుల పెద్దలు కంటి మహంతి శివ ప్రసాదరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిన్నింటి వెంకటరమణ,మాజీ ఎంపిటిసి పడాల రాము కె.చంద్ర మౌలి బిజేపి నాయకులు,ఉప్పాడ అప్పారావు,మీసాల రాము నాయుడు పిల్లా విజయ డి. సుదకర్ వర్మ,రెడ్డి పల్లి శ్రీను వాసరావు,జీవన్ సంతోష్,జన సేన మండల నాయకులు తమ్మిన అప్పలరాజు,గొలగాని గోవింద (బాలు) మీసాల నాగేశ్వరరావు, శ్రీ శుభ బలరాం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ బుధవారం సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలంలో బుధవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎంఎం నరేంద్ర ప్రసాద్ సుడిగాలి పర్యటన చేశారు. అనంతవరం, గంధవరం గ్రామాల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న రీ-సర్వే, ఈ-పంట ప్రక్రియలను పరిశీలించారు. ముందుగా పైలెట్ ప్రాజెక్టు గ్రామమైన గంధవరంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను పరిశీలించి అక్కడ అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. డ్రోన్, రోవర్ ద్వారా రీసర్వే జరిగిన తీరును సునిశితంగా పరిశీలించారు. సర్వే పూర్తి అయిన తర్వాత గ్రామసభ నిర్వహించాలని, పూర్తి వివరాలను రైతుల ముందు ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతుల వినతులను, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో స్థానిక రైతులతో కలెక్టర్ కాసేపు వివిధ అంశాలపై మాట్లాడారు. రీ-సర్వే, ఈ-పంట, ఇతర సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఆయన రీసర్వే తాలూక వివరాలను, నివేదికలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు నివేదికలను పొందుపరచాలని, వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. తర్వాత అనంతవరం గ్రామంలో పర్యటించిన ఆయన అక్కడి పొలాల్లో జరుగుతున్న ఈ-పంట ప్రక్రియను పరిశీలించారు. సూపర్ చెక్ యాప్ ద్వారా లాగిన్ అయ్యి సంబంధిత వివరాలను సరిచూశారు. రబీ సీజన్ కు సంబంధించి వివిధ పంటలను నమోదు చేయటంలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు నిర్వహించిన ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం సూపర్ చెకింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు మండల మండలంలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్లో ఎన్‌ఫాబ్రికా ఆర్అండ్‌డీ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్కింగ్‌లో అగ్రగామి, యాక్సిలరేటెడ్ కంప్యూట్ ఫ్యాబ్రిక్ (ఏసీఎఫ్) చిప్ ఆవిష్కర్త ఎన్‌ఫాబ్రికా కార్పొరేషన్ తన ఆర్అండ్‌డీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ సందర్భంగా ఎన్‌ఫాబ్రికా చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీజీత్ ముఖర్జీ మాట్లాడుతూ భారతదేశంలో ఈ కార్యాలయం ద్వారా ఎన్‌ఫాబ్రికా ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్ బృందాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా, సిలికాన్, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ అభివృద్ధి కార్యకలాపాలను విస్తరించడానికి అనువైన వేదికను అందించనుందని తెలిపారు. దీని ద్వారా ప్రతిభా వంతులైన నిపుణులతో అత్యాధునిక ఏఐ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో ముంద ంజలో నిలవనుందన్నారు. జనరేటివ్ ఏఐ వినియోగం వేగంగా పెరుగుతుందన్నారు. టెస్ట్ టైం కంప్యూట్, రీజనింగ్ మోడల్స్ వంటి ఆధునిక ఆవిష్కరణలతో కూడిన సవాళ్లు కూడా పెరుగుతున్నా యన్నారు. ఏఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను సమర్థవంతంగా విస్తరించేందుకు, ఖర్చులను సమతుల్యం చేయడం కీలకమన్నారు.

ఉద్యమించే వాడే విజయం సాధిస్తాడు

విశాలాంధ్ర - పద్మనాభం : ఉద్యమించే వాడే విజయం సాధిస్తాడని విశాఖ జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి డి.అంబేద్కర్ అన్నారు. మండలంలోని మద్ది. అనంతవరం. గందవరం. పద్మనాభం. రెడ్డిపల్లి. విజయా నందపురం. బి ఆర్ తాలవలస. రేవిడి. పాండ్రంగి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులను కలిసి ఈనెల 27వ తేదీన జరుగునున్న. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పిడిఎఫ్ ఎన్నికల్లో కోరెడ్ల విజయ గౌరీ పోటీ చేయుచున్న సందర్భంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి మనందరం కృషి చేయాలని ఆయన ప్రసంగించారు. ప్రాథమిక విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయి అన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం లో మొండిగా ఉన్నప్పటికీ . ఉద్యమాలు చేసి ప్రశ్నించే హక్కులతో కొన్ని సాధించగలిగామన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే భయంకరంగా ప్రాథమిక విద్యను విచ్ఛిన్నం చేయడానికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వాలు అనుకున్నట్లు జరిగినట్లయితే గ్రామస్థాయిలో బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రాథమిక విద్య అందని ద్రాక్షగా మారుతుంది అన్నారు. ఇటువంటి తరుణంలో ఉపాధ్యాయులుగా జరుగునున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే వారిని ఎన్నికల ద్వారా విజయం సాధిస్తే మన వంతు కృషి కొంతైనా జరుగుతుందన్నారు. ఇటువంటి ఎన్నికల్లో అసలు ప్రభుత్వాలు జోక్యం ఉండకూడదు అయినప్పటికీ రాజకీయ పార్టీలు మద్దతు తోనే కొంతమంది అభ్యర్థులు పోటీ చేయుచున్నారు వారి గెలుపొందునట్లయితే ప్రభుత్వాలకు మద్దతుగానే వారి సహకారం ఉంటుందన్నారు. ఆడంబరాలు లేని నిరంబరాలుగా ఉన్న వ్యక్తుల నే అటువంటివారినే పిడిఎఫ్ అభ్యర్థులను ఎంపిక చేసుకుంటుంది అన్నారు.

మిషన్ 007 ట్రైలర్ విడుదల

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : మిషన్ 007 చిత్రం ట్రైలర్ ఆడియో విడుదల జరిగింది.నగరంలోని పౌర గ్రంథాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ట్రైలర్ ను విడుదల చేశారు.దేశ రక్షణ, సైన్యం ఎదుర్కొంటున్న సవాళ్లు కథాంశంతో చిత్రం రూపొందించినట్లు డైరెక్టర్ మోహన్ కాంత్ తెలిపారు. అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది అన్నారు.కార్యక్రమంలో భరత చౌదరి, హీరోయిన్ ప్రియాంక , నిర్మాత మహాకాళి నాగ మహేష్.డైరక్టర్ ఫొటో గ్రఫీ కిరణ్ దాసరి ,ఖాన్ ఏడిసిపి, సినీ నిర్మాత కిషన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కేఎంఆర్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - మధురవాడ : జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో కేఎంఆర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు, జాతీయస్థాయిలో కాలేజీ విద్యార్థులు రౌతు షణ్ముఖేశ్వరరావు - 99.68, సిహెచ్. ధనుంజయ నాయుడు - 99.54, సుంకరి. వైభవ్ - 99.36, పర్సంటైల్ సాధించారు, ఉత్తరాంధ్రలో అత్యధిక ఫలితాలును సాధించిన పై విద్యార్థులకు మరియు అధ్యాపకులకు కేఎంఆర్ విద్యాసంస్థలు డీన్స్ వై.రాంప్రసాద్, బి.అజయ్‌కుమార్, డిజియం వై.వెంకటరమణ అభినందనలు తెలియజేశారు.

వార్నర్ బ్రదర్స్ టీవీ నుంచి సాంసంగ్ ఐదు ప్రత్యేకమైన ఫాస్ట్ ఛానెల్‌లు

విశాలాంధ్ర - విశాఖపట్నం : శామ్‌సంగ్ టీవీ ప్లస్, శామ్‌సంగ్ యొక్క ఫ్రీ యాడ్-సపోర్టెడ్ స్ట్రీమింగ్ టీవీ (ఫాస్ట్) సర్వీసు, శామ్‌సంగ్ టీవీ ప్లస్ ఇండియాలో ప్రత్యేకంగా ఐదు కొత్త ఫాస్ట్ ఛానెల్‌లను ప్రారంభించడానికి వార్నర్ బ్రదర్స్‌తో కలిసి పనిచేసింది. ఈ వార్నర్ బ్రదర్స్ టీవీ ఛానెల్‌లు అధిక నాణ్యత, ఉచిత వినోదం కోసం డిమాండ్‌ను తీర్చడం ద్వారా స్ట్రీమింగ్ ప్రేక్షకులకు ప్రీమియం కథను అందిస్తాయి. హిందీ కార్యక్రమాలపై బలమైన దృష్టి సారించి, ఈ కొత్త ఫాస్ట్ ఛానెల్‌లు ప్రాంతీయ మరియు పట్టణ ప్రేక్షకులను లీనమయ్యేలా చేయడానికి రూపొందించబడ్డాయి. శామ్‌సంగ్ టీవీ ప్లస్ అనేది ఉచిత స్ట్రీమింగ్ సర్వీస్, ఇది శామ్‌సంగ్ స్మార్ట్ టీవీలలో ముందే ఇన్స్టాల్ చేయబడి, వార్తలు, క్రీడలు, వినోదం మరియు మరిన్నింటితో సహా విస్తృత శ్రేణి ఛానెల్‌లను అందిస్తుందనీ సామ్సంగ్ టీవీ ప్లస్ ఇండియా హెడ్ కునాల్ మెహతా తెలిపారు.

ఎల్‌జీ ఇండియా ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా తమ మెగా రక్త దానం యొక్క మూడవ ఎడిషన్ ను ప్రారంభించడానికి సిద్ధమైంది. "జీవితాన్ని భాగస్వామం చేసినప్పుడు జీవితం బాగుటుంది" అనే కీలకమైన సందేశంతో కార్పొరేట్ సామాజిక బాధ్యతకు తమకు గల నిబద్ధతను శక్తివంతం చేస్తోంది. ఈ కార్యక్రమం సమాజాలను ప్రత్యేకించి యువతను సమీకరించి మరియు 70 పట్టణాలలో 400 రక్త దానం శిబిరాలను నిర్వహించే లక్ష్యాన్ని కలిగి ఉంది. 2019 మరియు 2023 సంవత్సరాలలో ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా విజయవంతంగా సుమారు 188 శిబిరాలను నిర్వహించింది. ఫలితంగా 17,700కి పైగా రిజిస్ట్రేషన్స్ నమోదయ్యాయి. ఈ విజయం ఆధారంగా, 2025 కాంపైన్ తమ ప్రభావాన్ని మరింత విస్తరించాలని లక్ష్యంతో, 30,000 రిజిస్ట్రేషన్స్ సాధించాలని లక్ష్యాన్ని కలిగి ఉంది.